బుధవారం, తెలంగాణ
# నినాదం
26 నవంబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## విద్యను మోడీ ప్రభుత్వం కాషాయీకరిస్తుంది

### కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** విద్యను మోడీ ప్రభుత్వం కాషాయీకరిస్తుందని కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలను జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ నిర్వహించారు. పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ కాషాయీకరణ వైపు తీసుకెళు తున్నదని ఆరోపించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాల్సింది పోయి, మతోన్మాదాన్ని మూఢనమ్మకాలను పెంచి పోషించే విధానాలు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ నూతన విద్యా విధానం పేరుతో నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తూ, ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వం లాగే విద్యారంగానికి అన్యాయం చేస్తున్నదన్నారు. బడ్జెట్లో ఆశించినంత నిధులు కేటాయించకుండా, ప్రభుత్వ విద్యాసంస్థలను ఇబ్బంది పెడుతుందన్నారు. ఈ దేశంలో, రాష్ట్రంలో అందరికీ సమానమైన నాణ్యమైన ఉచిత, ప్రభుత్వ విద్య కోసం, అసమానతలు లేని నూతన సమాజం కోసం విద్యార్థులోకం పోరాడాలని పిలుపునిచ్చారు. పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ దోపిడీ, పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్య లక్ష్యంగా గత 50 ఏళ్లుగా పి.డి.ఎస్.యు రాజీలేని పోరు చేస్తుందన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ల అమరత్వాన్ని ఎత్తి పెడుతూ వారి ఆశయాల బాటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు పోరాడుతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత, నాణ్యమైన, సమానమైన విద్యను అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఒక అంగడి సరుకుగా మార్చాయన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగుదామని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, జార్జి రెడ్డి మిత్రులు పద్మారావు, సీఎల్సీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ , పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్, నగర అధ్యక్ష కార్యదర్శులు నసీర్, వినోద్ లు మాట్లాడారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు నరేందర్, వెంకన్న, రాజేశ్వర్, గంగాధర్, మల్లేష్, అనిల్, సృజన్, వైష్ణవి, కార్తీక్, మనితేజ, సాయిబాబా, నాగేష్, రెహాన్, గణేష్, జ్ఞాప్తిక, మహేందర్, దీపిక , లావణ్య, రియాన్, వికాస్, రాకేష్, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా మూడవ మహాసభలో కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు కే. రామ్మోహన్రావు, అధ్యక్షుడుగా శిల్ప హనుమాన్లు, ప్రధాన కార్యదర్శిగా ఈవీఎల్ నారాయణ, కోశాధికారిగా లావు వీరయ్య, ఉపాధ్యక్షులుగా పుష్పవల్లి, అమీదుద్దీన్, ప్రసాదరావు, జార్జి, పురుషోత్తం రావు, బట్టి గంగాధర్, బాబా గౌడ్, కార్యదర్శులుగా కె.వి.కృష్ణారావు, ప్రేమలత, లింగయ్య, దీన సుజన, రామచందర్ మధుసూదన్, బిర్లా నాగేశ్వరరావు, భోజరావు, పాండురంగం లను ఎన్నుకున్నారు.

## సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళిక ప్రకటించాలి

### సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, నవంబర్ 25(నినాదం):** సాగర్ రెండవ జోన్ లో అధికారులు సాగునీటి ప్రణాళిక ప్రకటించాలనీ సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున సాగర్ రెండో జోన్ పరిధిలోని ఖమ్మంజిల్లా ఆయకట్టు నీటి ప్రణాళిక ప్రకటించకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. ఇప్పటికే వానాకాలం పంట కోతలు పూర్తికావొస్తున్నాయన్నీ ,,,యాసంగిపంట సాగు కు గాను అధికారులు నీటివిడుదలపై స్ప ష్టత ఇస్తే అందుకు అనుగుణంగా రైతులు నార్లు పోసుకుంటారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగర్ రెండోజోన్ ఆయకట్టులో సుమారు 2.55 లక్షల ఎకరాల్లో యాసంగి సాగుచేస్తుంటారు. ఈ సాగుకు 32టీఎంసీల నీరు అవసరం ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా రైతుల దీర్ఘకాల అభివృద్ధికి అత్యంత కీలకమైన సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళికను ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి కి సరైన ప్రణాళిక లేకపోతే పంటలు నష్టపోతున్నాయనీ, వేలాది ఎకరాలు పాడుబడుతున్నాయనీ తెలిపారు. ప్రణాళిక అమలు అయితే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు రైతుల యొక్క సమస్యను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే పార్టీ ప్రజా ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను

## మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

### సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా, ఉద్రిక్తత

### రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారకముందే

### నిందితులను అరెస్టు చేయాలి

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్




**ఖమ్మం, నవంబర్ 25(నినాదం):** సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

**-పోలీసుల భారీ మోహరింపుతో ఉద్రిక్తత**

కలెక్టరేట్ వద్ద ధర్నా విషయం తెలిసి పోలీసులను భారీగా మోహరించారు. నగరంలోని నాలుగు పోలీసుస్టేషన్లతో పాటు జిల్లా కేంద్రానికి సమీపంలోని రఘునాథపాలెం, తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ తదితర ప్రాంతాల నుంచి పోలీసులను భారీగా రప్పించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టి కలెక్టరేట్‌లోకి ఎవరూ లేకుండా బందోబస్తు చేపట్టారు. నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టాలని ముందు నుంచే సూచించటంతో కార్యకర్తలు సమయమనం పాటించారు. కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొదల్కై అడ్డుగా ఉన్న బారికేడ్లు, పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు కూడా సమయమనం పాటించాలని కోరటంతో గేటు ఎదుటే బైఠాయించి నినాదాలు చేయటం, కళాకారులతో గొంతు కలిపి రామారావుతో పాటు ఎర్రజెండా అమరుల త్యాగాలను స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఉదయం 11.30 గంటలకు మొదల్కైన ధర్నా మధ్యాహ్నం 2.45 గంటల వరకూ సాగింది.

**- అధికారపార్టీకి పోలీసుల గులాంగిరీ: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్, సీపీ ఇలానే స్పందించకుండా...నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు. పోలీసులు ఇలా పక్షపాతంగా...నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చట్టప్రకారం నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నాం...ప్రజలనుకుంటే శిక్షించలేరా? అని నిలదీశారు. రామారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**హాస్యాస్పదంగా పోలీసు విచారణ: పోతినేని సుదర్శన్‌రావు**

పోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ సాగుతోందన్నారు. పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న దురాఘతాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని కోరారు. ఖబడ్దార్ భట్టి...ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి...లేనిపక్షంలో ఇది మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరించారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు.

**ఇదీ రాజకీయ హత్యే : సీపీఐ, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలు**

సామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రామారావు హంతకులు ఇండ్లలో ఉంటే మనం ఆందోళనలు చేయాల్సి వస్తుందంటే ప్రభుత్వ యంత్రాంగం తీరు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న భట్టి తీరును తప్పుబట్టారు. దర్యాప్తు సక్రమ పద్ధతిలో సాగట్లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. కేసు విచారణలో పోలీసుశాఖ కట్టకథలు అల్లుతోందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మాదినేని రమేశ్, బంతు రాంబాబు, బండి పద్మ, మధిర, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, శీలం వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బారావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సామినేని రామారావు సతీమణి స్వరాజ్యం, కుమారుడు విజయ్, చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలు అంటే గుర్తింపు లేని కష్టజీవులు




- **ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య**

**పాలేరు, నవంబర్. 24.( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో 55% కు పైగా వ్యవసాయ భూములు అరకొర ఉండి కూలిపైన ఆధారపడుతున్నారని. వ్యవసాయ రంగంలో ఆధునికరణ యాంత్రీకరణ వల్ల ఏడాది పొడవునా వ్యవసాయ రంగంలో పని దొరకటం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు. ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య అన్నారు.( పొట్లపల్లి శ్రీశైలం నగర్) మంగళవారం దమ్మాయిగూడెం గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభ లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆడ,మగ కూలీలు గ్రామాలలో పని దొరకక పిల్లలను తల్లి,దండ్రులను ఇంటి వద్ద వదిలేసి వలస వెళ్లాల్సిన దుస్థితి ఉన్నదని.నగరాలలో అడ్డా కూలీలుగా గొడ్డు చాకిరికి చేస్తున్నారని.అంతే కాదు బుక్కెడు మెతుకుల కోసం పట్టణాల్లో సిగ్నల్స్ వద్ద బిక్షేటన చేస్తున్నారని.తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని పేదలందరూ 90% వ్యవసాయ కార్మికులే పొట్ట గడవటం గగనమైన పరిస్థితి ఆహారం లేక కూలీల పిల్లలు తగినంత బరువు లేక రోగాల బారిన పడుతున్నారని గుమ్మడి నరసయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కూలీల అందరికీ సంవత్సరానికి 12,000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇచ్చి ఆదుకుంటానని 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 24 నెలలు కావస్తున్న ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని తక్షణమే అమలు చేయాలని ఆయన అన్నారు.ప్రథమ మహాసభకు ముందు జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం ఎర్ర జెండా ఎగరవేయగా మహాసభ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి. ఈ మహాసభలో 11 తీర్మానాలను ప్రవేశపెట్టి మహాసభలో ప్రతినిధి చర్చించి ఆమోదించారు.ప్రతినిధుల సభకు ఆర్ శివలింగం. ఎస్ వెంకటేశ్వర్లు. గంట శీను అధ్యక్షత వహించారు.మా సభకు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. గ్రామంలో పెద్ద ప్రదర్శన నిర్వహించారు.ఈ సభలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య.అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు.మాజీ సర్పంచ్ కూసు అప్పారావు.ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు.సోమనపల్లి వెంకటేశ్వర్లు.కొత్తపల్లి వెంకటరెడ్డి. పసలాది వెంకన్న. ఉన్నావ్ నరేష్. వెంకట అప్పారావు. కొల్లి నాగేశ్వరరావు.రెంటాల యాదగిరి.వెంకట అప్పారావు.కే లోతు పాపారావు.కూరాకుల నరసయ్య.చల్ల రాజు.తడికమాల వెంకన్న. మహంకాళి ఉప్పలయ్య.వీర్ల సూరమ్మ ఆరెంపుల వెంకన్న.చుంచు వెంకన్న మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు. పాల్గొన్నారు.

## శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువు, శరణు ఘోషతో దయాంతరాల్లోని కరుణను వెలికితీసే సాధనే అయ్యప్ప దీక్ష అని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం మియాపూర్ డివిజన్ మక్తా గ్రామంలో రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ మహోత్సవంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ గురు స్వాములు అరుణ్ స్వామి, కాంగ్రెస్ నాయకులు ఎం .బి. సీ చైర్మన్ జైపాల్, శివ భక్తులు టి కృష్ణ, కూకట్‌పల్లి బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప భక్తులు ఆచరించే అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక మార్గమని, అత్యంత పవిత్రమైన దీక్ష అయ్యప్ప దీక్షా అని అన్నారు. ఒక వ్యక్తి జీవితాన్ని పూర్తిగా మార్చేసే దీక్ష అయ్యప్ప దీక్ష అని, అప్పటి వరకు ఉన్న ఆహార అలవాట్లు, శారీరక సౌకర్యాలు, జీవనశైలి మొత్తం పూర్తిగా మారిపోతాయని, ఒక మనిషిగా కాకుండా దేవుడి భక్తుడిగా దైవానికి ప్రతిరూపంగా మారిపోతాడు కనుక, అయ్యప్ప దీక్ష చేపట్టిన వారిని స్వామి అని పిలుస్తారని అన్నారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు శేరిలింగంపల్లి ప్రజలందరికీ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2,50,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాన్ని మంగళవారం పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్గాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- **రూ.3.69 కోట్ల వడ్డీరహిత రుణాలు**

### అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, నవంబర్ 25(నినాదం):** వడ్డీ లేని రుణం ప్రతి మహిళ జీవితంలో ఆశాకిరణంగా మారింది అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన 'మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి' కార్యక్రమంలో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన 3,245 మహిళా సంఘాలకు మొత్తం రూ. 3 కోట్లు 69 లక్షలు 21 వేల 762 విలువైన వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నదని, మహిళలను నిజంగా గౌరవించి, ఎదగడానికి అవకాశం ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. రెండేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలలో 60% పైగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని వివరించారు. వడ్డీ లేని రుణాలు అందుకున్న మహిళల కళ్లలో కనిపించిన ఆనందం తమ ప్రభుత్వానికి ప్రజాభిమానం ఎంత ఉందో తెలియజేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి మహిళ కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన మేలును గుర్తుంచుకుని పార్టీకి అత్యధిక మెజారిటీ అందించాల్సిన బాధ్యత తమదేనని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, సరదా నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పిసరి సురేందర్ రెడ్డి, పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, వివిధ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సంఘాల నాయకురాళ్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల వినియోగంపై

## ఉక్కుపాదం మోపాలి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, ఎక్కడా గంజాయి వినియోగం అనే మాట వినిపించకూడదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి కార్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ సూపరిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృత్షతలు తెలియచేస్తున్నానని అన్నారు. మాధకద్రవ్యాలను కట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని అన్నారు. ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్ తో పాటుగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలియచేశారు. ఆదాయం కాదు ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడానికి కృషి చేస్తున్నామని, డ్రగ్స్ ను అరికట్టెందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేయాలని తెలియచేశారు.

# రాష్ట్రంలో పాలించేది ప్రజా పాలన కాదు.. ప్రజా ప్రతికార పాలన..

**పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ దుర్మరణం**
**లాకప్పులో తెల్లారుతున్న పేదల బతుకులు**
**హెూంమంత్రి గా రేవంత్ రెడ్డి సంపూర్ణ విఫలం**
**మాజీ ఎమ్మెల్యే బొల్లం పేరు చెప్పించేందుకే రాజేష్ ను చిత్రహింసలు**
**రాజేష్ కుటుంబానికి ఐదు కోట్లు పరిహారం ఇవ్వాల్సిందే**
**తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**



**కోదాడ (నినాదం):** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బి ఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు..... మంగళవారం కోదాడలో కర్ల రాజేష్ తల్లి లలితమ్మ. కుటుంబ సభ్యులను పరామర్శించి రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.... రాష్ట్రంలో పాలించేది ప్రజా పాలన కాదని. ప్రజాప్రతికార పాలనయని.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు... సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓ ఎస్ డి సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు ఉత్తంకుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగ రాత్రికి రాత్రే ఉత్తం సీఎం రేవంత్ లు టాస్క్ ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదన్నారు. ..అయినప్పటికీ సుమంత్ రోహిన్రెడ్డి ని అరెస్ట్ చేయలేదని.... అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేష్ ను పోలీసుల రిమాండ్లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తం ఎందుకు లేఖ రాయలేదని విమర్శించారు.. డిసి బసు కేసును అనుసరించి కేసు తీర్పు ప్రకారం రాజేష్ తల్లినీ తన కుమారునితో ఎందుకు కలవనీయ లేదని ఐదు రోజులపాటు నిందితుడిని పోలీస్ స్టేషన్లో ఉంచకూడదని వారికి తెలియదా... ఆర్టికల్ 21 ప్రకారం రాజేష్ ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు.... కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్పులోనే తెల్లారుతున్నాయని. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేష్ ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే అందువల్లే ఆయన మృతి చెందారన్నారు.... స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి ఐదు కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే యాభై కోట్లకు పెంచడం అవినీతి కాక మరి ఏమిటన్నారు... ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదన్నారు.. ఎస్ఎల్బీసీ దుర్ఘటనలో 8 మంది సజీవ సమాధి అయ్యారని ఇందుకు మంత్రి ఉత్తంపై కేసు పెట్ట పెట్టలేదన్నారు ... రాజేష్ కు నే రచరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని.. త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తల్లి లలితమ్మను ఓదార్చారు.. తన కుమారుడు ఆరోగ్యం బాగాలేదని రాజేష్ తల్లి ప్రైవేటు దవకానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు... ఆయనను అప్రూవర్ గా తీసుకొని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని జీవించే హక్కును కాపాడుతానని చెబుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ప్రతిరోజు ప్రజాపాలన ఇందిరమ్మ పాలన అంటూ పేదలను చంపుతున్నారని.. జీవించే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు.... చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షులుమల్లికార్జున్ కర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారు అన్నారు.. రేవంత్ రెడ్డి హెూం మంత్రిగా సంపూర్ణంగా విఫలమయ్యారని పేర్కొన్నారు.. 9292 ఎకరాల భూమిని ఆగమేఘాలమీద పాలసీ పేరుతో ఐదు లక్షల కోట్ల కుంభకోణం చేసి ఆ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధికులకు కట్టబెట్టారన్నారు.. కావాలనే రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ కి చెందిన పేద వర్గాల అధికారులను ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని.. అందులో భాగమే సూర్యాపేట ప్రాంతానికి చెందిన అంబేద్కర్ అనిఅధికారి అరెస్టు అని పేర్కొన్నారు.. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే.. ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి బట్టి వివేక్ రాజనర్సింహ ఏం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. .. చిలుకూరు ఎస్సై పై అత్యా నేరం కేసు నమోదు చేయాలని.. రాజేష్ మృతదేహానికి రీపోస్టు మార్టం నిర్వహించాలని.. గ్రేహౌండ్స్ తరహాలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రత్యేక రక్షణ దళం ఏర్పాటు చేయాలని. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీల కోసం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని. బాధితులకు లైసెన్స్ వెపన్స్ ఇచ్చి శిక్షణ ఇవ్వాలని. నిజాయితీ చూపిన ఎస్సీ ఎస్టీ అధికారులకు ఆక్సిలరీ ప్రమోషన్లు ఇవ్వాలని.. రాజేష్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. దీంతోపాటు రాజేష్ కుటుంబానికి ఐదు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు.. తల్లికి ఒక ఉద్యోగం ఇవ్వాలన్నారు.. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు బావ సారూప్యం కలిగిన సంఘాలతో కలిసి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.. అనంతరం ఎస్సీ . మైనార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను శాలువాలు పూలమాలతో సత్కరించారు ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్ బిఆర్ఎస్ యోజన నాయకులు బెజవాడ శ్రవణ్ సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు కర్ల సుందర్ బాబు లలిత భాగ్యమ్మ ఉపేందర్ గౌడ్ జామియా రాజేష్ వెంకట్వేక్ నయీం. షేక్. అబ్బు. షేక్. అలీమ్. షేక్. నిసార్. షేక్. మగ్దూం. షేక్. దస్తగిరి. షేక్ ఆరిఫ్. షేక్ బడ్డే మియా. నసీరుద్దీన్. ఎస్సీ మైనార్టీ నాయకులు పాల్గొనారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**కల్వకుర్తి, నవంబర్ 25 (నినాదం) :** మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి, ఇందిరా మహిళ శక్తి, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వెల్దండ, కల్వకుర్తి మండలాల మహిళ సంఘాల సభ్యులకు రూ కోటి 27 లక్షల చెక్కు ను అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుటకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మహిళా పథకాలు అమలు చేస్తుందని వాటిని మహిళలు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఎంపీడీవో వెంకట నారాయణ,, ఎమ్మార్వో ఇబ్రహీం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్స్ మసూద్, రమకాంత్, నాయకురాలు రేష్మ బేగం, మహిళ సంఘాల అధికారులు శ్రీదేవి,చంద్రయ్య, వెల్దండ, కల్వకుర్తి మండలాల మహిళ సంఘాల సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో పది సంవత్సరాలు జైలు శిక్ష



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో నలుగురు నిందితులలో ఒకరికి పది సంవత్సరాలు జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా, ముగ్గురికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ ఎస్సీ,ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదిలాబాద్, కుమార్ వివేక్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. 2019 జూలై 1న తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళను ముగ్గురు వ్యక్తులు గౌరు బాయి, వెంకటి, హరి దాస్ (కానిస్టేబుల్) సంప్రదించి పని ఇస్తామని మాయ మాటలు చెప్పి మధ్యప్రదేశ్ లోని లాలాగిరి గోస్వామి అనే వ్యక్తి వద్దకు తీసుకువెళ్లి రూ.1,30,000 లకు అమ్మి వేశారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు తిర్యాని పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ.అశోక్ కేసు నమోదు చేశారు. లాలాగిరి గోస్వామి బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేసి తన వ్యవసాయ పొలంలో పనులు చేయించుకుంటూ ఉండగా, ఎవరూ లేని సమయంలో 2019 జూలై 25 తేదీన బాధితురాలు తిరిగి తన ఇంటికి వచ్చింది. ఈ కేసులో డి.ఎస్.పి ఏ.సత్యనారాయణ చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ ఈశ్వర్ సింగ్ సాక్షులను హాజరుపరిచారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. రమణారెడ్డి సాక్షులను విచారించి నేరాన్ని ధ్రువీకరించారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్, ప్రధాన నిందితుడు లాలాగిరి గోస్వామికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10000 లు జరిమానా విధించారు. మరో ముగ్గురు నిందితులు గౌరుబాయి, వెంకటి, హరిదాస్ లకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.బాధితురాలికి న్యాయం జరిగేలా కృషిచేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులను, కోర్టులైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

# తెలంగాణలో భూ బకాసురుడు రాజ్యమేరుటకు హిల్ట్ పాలసీ నిదర్శనం

**త్వరలో సేవ్ హైదరాబాద్ ఫ్రమ్ ల్యాండ్ లూఠీ ఉద్యమం వస్తది**
**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 25.(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో భూ బకాసురుల రాజ్యం ఏలుతుందనటానికి హిల్ట్ హైదరాబాద్ ఇండస్ట్రీయల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ ఒక నిదర్శనం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో ఈ రాష్ట్ర సంపదను దోచుకోవడానికి రోజుకో స్కాం కు తెరలేపుతున్నారని అన్నారు. సీఎం గా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టేది పోయి, స్కాం లు, కుంభకోణాలపై శ్రద్ధ ఉందని మండిపడ్డారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ నెంబర్ 27 (హిల్ట్) పాలసీ ను ఉపసంహరించుకో కపోతే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ రూపొందించి, ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇష్టానుసారంగా రాత్రికి రాత్రి లు తీసుకొచ్చి రాష్ట్ర సంపదను లూఠీ చేయాలని ఆలోచన చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే సమస్య లేదని అన్నారు. తక్షణమే అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, ఈ హిల్ట్ పాలసీ పై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డెమోక్రసీ స్థానంలో క్లెప్టోక్రసి వచ్చిందన్నారు. క్లెప్టోక్రసి అంటే అధికారంలో ఉండి ప్రజా సంపదను లూఠీ చేసే దొంగలని అర్థమన్నారు. ఇలా రాష్ట్రంలో క్లెప్టోక్రసి పాలన నడుస్తుందని దుయ్యబట్టారు. "సేవ్ హైదరాబాద్ ఫ్రమ్ ల్యాండ్ లూఠీ" అనే ఉద్యమం త్వరలో వస్తుందన్నారు. కేబినెట్ మంత్రులకు ఇందులో వాటా లేకుంటే ఒక్కరైనా స్పందించే వారని, సీఎం రేవంత్ రెడ్డి తో సహా మొత్తం కేబినెట్ మంత్రులకు ఈ కుంభకోణంలో వాటా ఉందని తెలిపారు. గత పాలకులు కిటికీలు తెరిస్తే వీళ్ళు దర్వాజా తెరిచినట్లు, బి ఆర్ ఎస్ వందల ఎకరాలు లూఠీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల ఎకరాల భూమి లూఠీ చేసి తద్వారా లక్షల కోట్లు అవినీతి చేసే యోచనలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు కు తెలియకుండానే సీఎం రేవంత్ రెడ్డి ప్యాలెస్ లో కూర్చుండి ఈ పాలసీని డిజైన్ చేసినట్లు కనిపిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చెందిన అనుచరులు ముందుగానే ఈ 22 వాడల్లోకి వెళ్ళి 9292 ఎకరాల భూమిని రెక్కీ చేసి ముందే అగ్రిమెంట్లు చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. తక్షణమే ఈ నెంబర్ 27 ను రద్దు చేయాలని లేని యెడల రద్దు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

# పీసీసీ కేంద్రాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి పద్మజ



మునుగోడు నవంబర్ 25 (నినాదం) మునుగోడు మండలం పులిపలుపుల, బీరెలి గూడెం గ్రామములలో పి పి సి కేంద్రాల ను మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ పరిశీలన చేయడం జరిగినది. వరి క్లీనర్ లను ఉపయోగించ వలసినదిగా తెలియజేశారు. అలాగే రైతుల కు రబీలో నారుమడి యాజమాన్యం గురించి వివరించారు. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దమ్ము చేసి చదునుచేయాలని ఆమె తెలిపారు. 2 మీ. కు ఒక కాలిబాటను తీయాలని, నీరు పెట్టడానికి మరియు తీయడానికి వీలుగా కాలిబాటలు ఏర్పాటు చేయాలని రైతులకు తెలిపారు. 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని కిలో విత్తనం చల్లేముందు మరో కిలో విత్తిన 12-14 రోజులకు 1కిలోభాస్వరం, 1కిలో పొటాష్ ఇచ్చే ఎరువులను దుక్కిలో వేయాలని రైతులకు తెలియజేశారు.చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలి. 3 గ్రా కార్బండజిమ్ తో 1 కిలో విత్తనానికి కార్బండజిమ్ కలిపిన తర్వాత 24 గంటలకు నారుమడిలో చల్లుకోవాలని సూచనలు చేశారు. దు%శీ%ప నారుమళ్ళకు అయితే 1 లీటరు నీటికి, 1 గా). కార్బండజిమ్ కలిపి 1 కిలో విత్తనాలను అందులో వేసి 24 గంటలు నానబెట్టి 24 గంటలు మండె కట్టి మొలకలను చలుకోవాలి. నారుమడిలో దీనితో అన్ని రకాల శిలీంధరాలను, తెగుళ్ళను అరికట్టవచ్చని, మొలకెత్తిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోలు చొప్పున చల్లుకోవాలని రైతులకు వివరించారు.నారు, ఒక ఆకు పూర్తిగా విచ్చుకునే వరకు 6 తడులు ఇచ్చి తర్వాత పలుచగా నీరు కట్టాలనీ, విత్తిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3%స్త్ర% గుళికలు సెంటునారుమడికి 160 %స్త్రతీ%. చొప్పున వేయాలి (లేదా) నారు తీయడానికి 7 రోజుల ముందు గుళికలు వేసి నాననివ్వాలి. (లేదా) నారు కట్టలను ఒక మడిలో గుళికలు వేసి ఒకరోజు నాననివ్వాలని, నారు కొనలు తుంచి ప్రధానపొలంలో నాటుకోవాలని ఇలా చేయడం వలన కాండము తొలిచే పురుగుల ఉధృతిని 80% వరకు తగ్గించుకోవచ్చని అన్నారు. జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేటు ద్రావణాన్ని పిచికారి చేయాలపని, నారు మడి లో కాండము తొలుచు పురుగు తల్లి పురుగు లు, గుడ్ల గుంపు లు కనిపించినపుడు వేప నూనె ను 5 మి.లీ. ఒక లీటరుకు చొప్పున పిచికారీ చేయాలని ఇది అందరూ రైతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ విస్తారణ అధికారి ఎం నరసింహ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# పలు పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ



**మంథని నవంబర్ 25( నినాదం) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ ను మంగళవారం డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా కమాన్పూర్, రామగిరి, మంథని , ముత్తారం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాల ను డిసిపి అడిగి తెలుసుకన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహిం చాలని స్టేషన్ అధికారులకు సూచించారు.డీసీపీ వెంట గోదావరి ఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాణ్యమైన విద్యుత్ పంపిణీ కోసం ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**చింతపల్లి, నవంబర్ 25(నినాదం) :** రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని కుర్మేడ్, మల్లారెడ్డిపల్లి గ్రామాలలో సుమారు రెండు కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11కె వి.నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం స్వప్రయోజనాల కోసం కొన్ని గ్రామాలను మాత్రమే అభివృద్ధి చేశారని, మారుమూల గ్రామాల్లో ప్రజల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. గతంలో గ్రామాలలో సబ్ స్టేషన్లు దూరంగా ఉండటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడి, వృద్ధులు, చిన్న పిల్లలకు ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉండకూడదనే తపనతో మారుమూల గ్రామాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టి, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే గృహజ్యోతి పథకం కింద పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుందంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనమేనని తెలిపారు. లో వోల్టేజి సమస్యను పరిష్కరించడంతోపాటు నాణ్యమైన విద్యుత్ పంపిణీ కోసమే తమ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టిందని ఆయన చెప్పారు. తన హయాంలో నియోజకవర్గంలోని పేద ప్రజలకు 15 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు లింగంపల్లి వెంకటయ్య ,జాల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరిలాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, రాటకొండ నరేంద్ర ప్రసాద్, కాయితీ జితేందర్ రెడ్డి, యుజ్జిని నరేందర్ రావు, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, బజార్, గౌనీ జంగయ్య ,విద్యుత్ శాఖ డి ఇ.విద్యాసాగర్, ఎ డి ఇ.సైదులు, ఎ ఇ. మురళీ కృష్ణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ సుజాత, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ సంబరాలు



**గోదావరిఖని నవంబరు 25 ( నినాదం):** రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్ర నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా పేల్చి, మిఠాయిల పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుండం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చినహామీని,నిలబెట్టుకున్నారని,కొత్త విద్యుత్ కేంద్రంతో రామగుండం ప్రాంతానికి ఉపాధి అవకాశాలు, అభివృద్ధి మరింత పెరుగుతాయని నాయకులు అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, ముస్తఫా, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, పాతిపల్లి ఎల్లయ్య, మెంటం ఉదయ్, పీక అరుణ్ కుమార్, జనగామ శివ, బాల రాజ్ కుమార్, ఉల్లంగుల రమేష్, ధూళి కట్ట సతీష్, రాజిరెడ్డి, కౌటం సతీష్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
26 నవంబర్
2025


### నిర్మల్ జిల్లా కేంద్రంలో
## ముదిరాజుల రిలే నిరాహార దీక్ష




నిర్మల్ ప్రతినిధి,నవంబర్ 25. ( నినాదం): భీమన్న గుట్టను ముదిరాజ్ లకు కేటాయించే విషయంలో కాలయాపన చేస్తున్నందున ముదిరాజ్ జిల్లా నాయకత్వం స్థానిక నిర్మల్ ఆర్ డి ఓ కార్యాలయం ఎదురుగా ధర్నాచౌక్ లో మంగళ రోజు దీక్షకు కూర్చోవడం జరిగింది, ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకవర్గం కళ్ళు తెరుచుకు భీమన్న గుట్టను ముదిరాజులకు కేటాయించాలని డిమాడ్ చేయడం జరుగుతుంది, అక్కడ జరుగుతున్న పనులను తక్షణమే ఆపి చర్చలు జరిపి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని కొరటం జరుగుతుంది,లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రిలే నిరాహారదీక్ష ప్రారంభమై ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని జరిగే పరిణామాలకు జిల్లా పాలన యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్




మిర్యాలగూడ నవంబర్ 25 (నినాదం ): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు వివరాల్లోకెళ్తే మంగళవారం సాయంత్రం ఉట్లపల్లి గ్రామ శివారులోకి పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను అక్కడే వదిలి పారిపోయినాడు, అట్టి ట్రాక్టర్ నెంబర్ పరిశీలించగా %ు+ 05ూా 6857 ు ు+ 05ూా% 6856 గా కలదు, అట్టి ట్రాక్టర్ డ్రైవరు %ు% యాజమాని వివరాలు తెలుసుకోనగా తడకమళ్ళ గ్రామానికి చెందిన డ్రైవరు %ు% యాజమాని బత్తుల జానకి రాం రెడ్డి తండ్రి వెంకటయ్య తెలిసినది అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ %ు% యాజమాని అయిన సైదులు పై కేసు నమోదు చేయనైనది,

## సీసీ రోడ్లపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయండి..



చేవెళ్ల డిసెంబర్ 25( నినాదం):చేవెళ్లలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లపై వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అనంత్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్కారి వైభవ్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% చేవెళ్ల గ్రామ ప్రధాన రహదారి మీద మోడల్ స్కూల్, ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జడ్పీహెచ్ఎస? గర్ల్స్ హై స్కూల్, ఎస్సి హాస్టల్‌కు వెళ్లే విద్యార్థులతో పాటు పోస్టాఫీస్‌కు వచ్చే వృద్ధులు కూడా ఈ మార్గం ద్వారానే వచ్చి వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు సినిమా థియేటర్లు, గురువారం అంగడి రద్దీ కారణంగా వాహనాలు వేగంగా నడవడం ప్రమాదాలకు దారి తీస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల రక్షణ కోసం వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీని కోరారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శార్యలింగం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, %ాజ% మోర్చ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి అశోక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ జిల్లా కార్యదర్శి పిసరి శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, అలాగే చాకలీ శ్రీనివాస్, బీరప్ప, కర్ణాకర్, రాజు, యాదయ్య, రమణమూర్తి, పగ వెంకటేష్, జయసింహ రెడ్డి తదితర బీజేపీ,బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలోని ప్రజల నీటి సమస్యలు పరిష్కరించండి.


### జేఎంసి బిజెపి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ.





జవహర్ నగర్, నవంబర్ 25 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజలే ఎక్కువగా నివసిస్తున్నారని వారికి కనీస అవసరాలు అయినా కూడు, గుడ్డతో పాటు నీటి సౌకర్యం ప్రాథమిక అవసరమైనందువల్ల వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డి. విజయేందర్ రెడ్డి(అదనపు కలెక్టర్) కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేటలో 250 కుటుంబాలకు ఓకే బోరు ఉండడంవల్ల ఆ బోర్ పంప్ సెట్ కూడా గత 15 రోజుల నుండి పనిచేయకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్రమైన నీటి ఇబ్బందులు పడుతున్నారని రెక్కాడితే గాని డొక్కాడని ఇల్లు గడవని కుటుంబాలు నీటి కొరకు అల్లాడుతున్నారని చెప్పారు. నీటి సమస్యపై ఎన్నోసార్లు వినతి పత్రం సమర్పించినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. వినతి పత్రానికి స్పందించిన అదనపు కలెక్టర్ నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘురాం చారి, మల్లికార్జున్, శంకర్, ప్రేమ్, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీరల పంపిణీలో వివాదం



మల్లాపూర్, నవంబర్ 25 (నినాదం): ఇందిరా మహిళా శక్తి పతాకంలో భాగంగా రేగుంట గ్రామంలో గాంధారగోళం చోటు చేసుకుంది. మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. చీరల పంపిణీ గ్రామ పంచాయతీలోవ లేదా మహిళా సంఘంలో నిర్వహించాల్సి ఉండగా గ్రామంలోని షెల్టర్ రూమ్ లో పంపిణీ చేశారు. చీరాల పంపిణీ ఇష్టానుసారంగా తమకు నచ్చిన వారికి ఇస్తూ వివక్ష చూపుతున్నారని మహిళలు ఆరోపించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల ఎంపీడీవో శ్రీకాంత్ రేగుంట గ్రామాన్ని పరిశీలించేందుకు చేరుకున్నారు. ఎంపీడీఓ గ్రామానికి రాగానే ఆగ్రహించిన మహిళలు, గ్రామస్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయనను ముట్టడిస్తూ చీరల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని సమస్యలను ఎంపీడీవో కు వివరించారు. ఎంపీడీవో మహిళలకు ఎంత వివరించిన వినకపోవడంతో ఎంపీడీవో తిరిగి వెళ్లిపోయారు.

# అభివృద్ధికి నోచుకోని గుడి మిట్టపల్లి శివాలయం

**శాటిలైట్ చిత్రానికే పరిమిత మైన అభివృద్ధి....**

**పునర్నిర్మాణ అభివృద్ధి ఆగిపోయి మూడేళ్లు ...**

**అభివృద్ధి మాట ఆ శివయ్య కే తెలుసు**

**ఆలయ అభివృద్ధి అడ్డుకట్ట వేస్తుంది ఎవరు**

సుల్తానాబాద్, నవంబర్ 25 (నినాదం):అతి పురాతనమైన గుడి మిట్టపల్లి శివాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈశివాలయం సుల్తా నాబాద్ పట్టణానికి ఈశాన్యంలోఉన్నందున అభి వృద్ధి జరిగితే పట్టణానికి మంచి జరుగుతుందని వేద పండితులు చెబుతున్నారు. ఉన్న ఆలయం అభివృద్ధి చేస్తారని, నిత్యం ధూప నైవేద్యాలు, అభిషేకాలు చూడాలని మా కల ఎప్పుడు నిలబెడు తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని అతి పురాతమైన గుడిమిట్టపల్లి శివాలయం మార్చి 26, 2023 పున ర్నిర్మాణం లో భాగంగా అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చొరవ తో తోగుట రంగపేట సరస్వతి పీఠాధిపతులు శ్రీ శ్రీ మాధవనంద సర స్వతి స్వామివారు ఆలయాన్ని సందర్శించి,24 గంటల పాటు శివునికి అభిషేక కార్యక్రమాలు అ ప్పటి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వై భవంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ని ర్వహించారు. అతిపురాతనమైన ఈ శివాలయం ఈశాన్యం లో ఉన్నందున అభివృద్ధి జరిగితే ఎం తో మంచిదని, అలాంటి శివాలయం గత మూడు సంవత్సరాల క్రితం పునర్నిర్మాణం మొదలు పె ట్టారు కానీ అభివృద్ధి నోచుకోవడం లేదని దీనికి మోక్షం ఎప్పుడు లభిస్తుందని భక్తులు వేడుకుం టున్నారు. ఆలయం పునర్నిర్మాణం పేరుతో 24 గంటల అభిషేకాలు చేసి, శాటిలైట్ ఊహ చిత్రాన్ని ప్రజలకు చూపించి మోసం చేశారని, ఆలయ కమిటీ ఉన్నట్టా, లేనట్టా అని వారిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... మరిన్ని వివరాలు తరు వాతి నినాదం సంచికలో....






### ప్రజావాణి దరఖాస్తులకు
## పరిష్కారాలు ఉండవా..?

**-18 నెలలైనా సమస్యలు పరిష్కారం కాలే..**

**-69 నెలలుగా అందని జీతభత్యాలు**



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం) రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఏ సమస్యఉన్న ప్రజావాణిలో ఇస్తే పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. కానీఎన్ని దరఖాస్తులు ప్రజావాణిలో ఇచ్చిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదు.వివరాలలోకి వెళితే.. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సింగిల్ విండోకార్యాలయంలో సీఈవోగా పనిచేస్తున్న కే.రవీందర్ 18 నెలలుగా సమస్యనుఎదుర్కొంటున్నారు. సీఈవో రవీందర్ నిబంధనలకు విరుద్ధంగా జీతభత్యాలుతీసుకున్నారని సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఫిర్యాదు మేరకుగతంలో రవీందర్ ను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టునుఆశ్రయించారు. సీఈఓ గా పనిచేస్తున్న రవీందర్ ను విధుల్లోకి తీసుకోవాలనికోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు 20-05-2024 న నాగవరం సింగిల్‌విండోలో సీఈఓ గా విధుల్లో చేరారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆయనకు చెక్‌పవర్ ఇవ్వకుండా, అటెండెన్స్ రిజిస్టర్ ఆయనకు అందుబాటులో ఉంచకుండా చేశారు.దీంతో ఆయన జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 4 సార్లు వినతిపత్రాలు, కలెక్టర్ కు నేరుగా రెండుసార్లు వినతి పత్రాలు, జిలాకో-ఆపరేటివ్ అధికారికి ఎన్నోసార్లు ఫిర్యాదులు, మహబూబ్ నగర్ డి ఎల్ ఈ సికార్యాలయంలో ఫిర్యాదు, స్థానిక ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ దృష్టికితీసుకెళ్లారు.18 నెలలు గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు నేటికీసమస్య పరిష్కారం కాలేదు. ఆయన సస్పెన్షన్ కాలానికి, ప్రస్తుతం విధులునిర్వహిస్తున్న కాలానికి మొత్తం 69 నెలల వేతనాలు రావాల్సి ఉంది. ప్రభుత్వఉద్యోగికి ఒక నెల వేతనం రాకుంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడు. కానీఇన్ని నెలలుగా ఆయనకు రావలసిన జీతభత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నాకు చెక్ పవర్ ఇవ్వాలని, అటెండెన్స్ రిజిస్టర్ అందుబాటులో

ఉంచాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రజావాణిలో,కలెక్టర్ ఎమ్మెల్యే, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు, విన్నపాలు చేసినసమస్య పరిష్కరించ పోవడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇటీవల కాలంలో సీఈఓ లను బదిలీ చేసిన సందర్భంలో ఆయన హైకోర్టును ఆశ్రయించిస్టేటస్కో ఉత్తర్వులు తీసుకొచ్చారు. సీఈవో రవీందర్ ను విధుల్లోకితీసుకొని ఆయనకు రావలసిన జీతభత్యాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.కార్యాలయంలో అటెండెన్స్ రిజిస్టర్ మాయంపై, ఆయన బదిలీపై డిసిఓ విచారణఅధికారిని నియమించి సమాచారాన్ని సేకరించారు. సీఈఓ బదిలీపై హైకోర్టు నుండిస్టేటస్కో ఉందని, కోర్టు నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయననుసింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ గా పనిచేయించుకోవాలని, అటెండెన్స్‌రిజిస్టర్ ఆయనకు అందుబాటులో ఉంచాలని డిసిఓ రాణి ఉత్తర్వులు ఇచ్చింది.అయినా సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆయనకు చెక్ పవర్‌ఇవ్వకుండా, అటెండెన్స్ రిజిస్టర్ అందుబాటులో లేకుండా చేశారు. ఇంతజరుగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా స్పందించకపోవడంశోచనీయం.-వేతనం ఇవ్వకుంటే నేను బ్రతికేది ఎట్లా..సీఈఓ కే.రవీందర్69 నెలలుగా నాకు వేతనం ఇవ్వకుంటే నేను బ్రతికేది ఎట్లా అని నాగవరంసింగిల్ విండో సీఈవో కే.రవీందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.18 నెలలనుండి నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నాకు చెక్ పవర్ ఇవ్వకుండా,తాను సంతకం పెట్టకుండా అటెండెన్స్ రిజిస్టర్ ను కార్యాలయంలో లేకుండాచేశారని, సస్పెండ్ అయిన కాలానికి, విధులు నిర్వహిస్తున్న కాలానికిజీతభత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. చైర్మన్‌మధుసూదన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా నాపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారనితెలిపారు. సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడి లొసుగులు ఉన్నాయికాబట్టే అవి కప్పిపుచ్చుకోవడానికి నన్ను ఇక్కడి నుండి బదిలీ చేశారని,ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ కూడా బదిలీలు జరగలేదన్నారు. ఇప్పటికైనాకలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి నా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి:

### జిల్లా కలెక్టర్ అండ్‌మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ : (నినాదం):విద్యార్థులు పుస్తకాలను చదవడంతోపాటు వాటిలోని అంశాలపై అవగాహనపెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించినజిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచన శక్తిని రేకిత్తిస్తాయన్నారు.విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్న క్రమంలో బట్టి పద్ధతిని వీడాలనిసూచించారు. పుస్తకాలు చదవడం, రాయడం మాత్రమే కాకుండా అందులోని విషయపరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తర్కికంగాఆలోచించుటకు కొత్త ఆలోచనలు, పరిష్కారాలు లేదా పద్ధతులను సృష్టించడానికిపెంచుకొనుటకు ఇలాంటి ప్రదర్శనలు దోహద పడతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో స్థానం సంపాదించేలా ప్రయత్నం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానంపెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ఎగ్జిబిట్లపైపరిశోధన పద్ధతులను విద్యార్థులను అడిగి వారి యొక్క వివరణను పరిశీలించిఅభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి ప్రదర్శనను‌ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ప్రదర్శన లో 85 ఇన్ స్పైర్, 230బాల వైజ్ఞానిక పాల్గొన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వివిధ పాఠశాలలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ



మల్లాపూర్, నవంబర్ 25 (నినాదం) : ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మల్లాపూర్ మండలం కొత్త ధాంరాజ్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు చీరలను అందజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హురాలికి చేరేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం. రాధా సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,బద్దం నర్సరెడ్డి, గజ్జి గంగా రెడ్డి, బద్దం శంకర్, అనుపట్ల నవీన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జీవిత బీమాతో ధీమా

**_ టాటా ఏఐఏ వార్షికోత్సవంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్**



కొత్తగూడెం,నవంబర్25(నినాదం): జీవితంలో ఆర్థిక భద్రత కోసం జీవిత బీమా ముఖ్యమని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ వార్షికోత్సవాన్ని మంగళవారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ జీవిత బీమాను కేవలం పెట్టుబడిగా కాకుండా, భవిష్యత్తులో ఆర్థిక సవాళ్లకు వ్యతిరేకంగా కుటుంబానికి ఇచ్చే గొప్ప భద్రతగా చూడాలని సూచించారు. ముఖ్యంగా, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో దీని విలువ మరింత పెరుగుతుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంస్థ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించిన కొత్తగూడెం బ్రాంచ్ ఉత్తమ లీడర్లను అడిషనల్ కలెక్టర్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం ఉద్యోగులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో మరింత ఎక్కువ మందికి బీమా సేవలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాము సుర, ముకుంద్, రాహుల్, నాగేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, అడ్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో
## మోసం చేసిన ప్రభుత్వాలు

### మాజీ సర్పంచ్ ఎముకజంగయ్య



కల్వకుర్తి, నవంబర్ 25 (నినాదం) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేశాయని దుయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వారా బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 తో బీసీలను నట్టేట ముంచాడం దారుణమన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం 23 శాతం బీసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించాడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించాడం జరిగిందన్నారు. సగభాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించాడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించాడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం చూస్తే బీసీలపై ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. జనాభాలో సగభాగమైన బీసీలను అణిచివేసే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ఎందుకు అమలు పర్చలేదని నిలదీశారు. చట్ట బద్దత కల్పించకుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీ బిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదన్నారు. రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎందుకు చేర్చలేదని, లోక్ సభలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోం దని, ఈ విషయాన్ని బీసీ మేధావులు ,నాయకులు, బీసీలు గుర్తించాలన్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారిపై
## తక్షణమే విచారణ జరపాలి

### బీజేపీ యువనేత రాగిరి సాయిరాం గౌడ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణపై తక్షణమే విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలని బీజేపీ యువనేత రాగిరి సాయిరాం గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ఫిర్యాదులను బేఖాతరు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్టు పలు వార్తా కథనాలు కూడా వస్తూ ఉండటం కూడా గమనార్హం అని అన్నారు. అవినీతి నిరోధక శాఖ, జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు జోనల్ కమిషనర్ తనపై చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో పలుచోట్ల అక్రమంగా వెలుస్తున్న బహుళ అంతస్తుల భవనాలు అధికారుల అంతులేని నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తున్నాయని అన్నారు. టౌన్‌ప్లానింగ్ ఉన్నా లేనట్లేనని, టౌన్ ప్లానింగ్ అదుపు తప్పిందని స్మార్ట్ సిటీలో ప్రతి పనికీ ఒక స్మార్ట్ రేట్ ఫిక్స్ చేసేసి అడ్డంగా అంతస్తులు నిర్మించేస్తున్నా కళ్లు మూసుకొని అనుమతులిచ్చేస్తున్నారని అన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే పరిశీలించాం చర్యలు తీసుకున్నామంటూ ఉన్నతాధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు. టౌన్ ప్లానింగ్ అంతా పర్సనల్ ప్లానింగ్గా మారిపోయిందని, చేతిలో డబ్బులు పడితే అక్రమం సక్రమంగా మారిపోతోందని అన్నారు. అక్రమ నిర్మాణం అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించడం శోచనీయమనీ అన్నారు.